కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగం

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

ఎల్లదాసునగర్‌లో వివరాలు సేకరిస్తున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

చేర్యాల, మే 3: కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం రోజు రోజుకూ అన్ని విధాలుగా ఆగమవుతున్నదని, శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని వేచరేణిలో శుక్రవారం మతిస్థిమితం లేని దళిత యువకుడు అజయ్‌పై మతోన్మాదుల దాడిని ఆయన శనివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఓ వర్గం మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించాడని ఆ యువకుడిని రోడ్డుపై అర్ధనగ్నంగా ఊరేగించి చితకబాదడం సరికాదని, పోలీసులకు పట్టిస్తే చట్టపరంగా వారు చర్యలు తీసుకునేవారని పేర్కొన్నారు. మానసిక సమస్యలతో బాధపడుతున్న ఆ యువకుడిని తీవ్రంగా గాయపర్చడం బాధించిందని పేర్కొన్నారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో ఇలాంటి అవాంఛనీయ ఘటనలకు ఏనాడూ చోటుచేసుకోలేదని గుర్తుచేశారు. గ్రామాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయంటే అసలు ప్రజాస్వామ్యం ఉందా లేదా అని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు.

వేచరేణిలో పర్యటించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్

వేచరేణిలో శనివారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పర్యటించారు. దళిత యువకుడు అజయ్‌పై దాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మతం ముసుగులో ఇలాంటి ఘటనలకు పాల్పడడం సరికాదని ఆయన అన్నారు. దుండగులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆయన ఆదేశించారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

పొన్నాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్

సిద్దిపేటలో నీట్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్

- **అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్**

సిద్దిపేట అర్బన్, మే 3: ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అధికారులకు సూచించారు. శనివారం ఆమె సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాలలో ఏర్పాటు చేసిన పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్, తేమశాతం కొలిచే యంత్రాల పనితీరును పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు చేయడానికి పట్టే సమయం గురించి తెలుసుకున్నారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వెంటనే తేమశాతం చూసి తూకం వేసి మిల్లులకు పంపించాలన్నారు. ధాన్యం వివరాలను ఆన్‌లైన్ చేసి 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమఅయ్యేవిధంగా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు చల్లని తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట అర్బన్ తహసీల్దార్ సలీమ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం ప్రభుత్వం నిర్వహించనున్న నీట్ పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన యూజీ నీట్– 2025 పరీక్ష కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్ష రాసే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే పరీక్ష హాల్‌లోని అనుతించాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులతో సహా ఎవరూ ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను తీసుకువెళ్లవద్దన్నారు. విద్యార్థులు హాల్‌టికెట్, ఒక పాస్ ఫొటో, ఒక పోస్టు కార్డు సైజ్ ఫొటో, ఆధార్ కార్డు/ పాన్ కార్డు తదితర ఏదైనా ఒక గుర్తింపు కార్డును వెంట తీసుకువెళ్లాలన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. విద్యార్థులను ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే పరీక్ష హాల్‌లోకి అనుమతించడం జరుగుతుందన్నారు. సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, నీట్ పరీక్ష సిటీ కోఆర్డినేటర్ సూర్య ప్రకాశ్, పరీక్ష నిర్వహణ అధికారులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

గజ్వేల్, మే 3: డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు ఇంటర్ పాస్ అయిన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అందుకు దోస్త్ నోఫికేషన్ విడుదలైందని మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అనిత అబ్రహం శనివారం ప్రకటనలో తెలిపారు. మొదటి విడతలో మే 3నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. కళాశాలలో విద్యార్థులకు అత్యాధునిక తరగతి గదులు, ల్యాబ్‌లు, లైబ్రరీ, క్రీడాప్రాంగణం ఉందన్నారు. బీఏ, బీకాం, బీఎస్సీల్లో ఇంగ్లిష్ మీడియంలో తరగతులు ఉంటాయన్నారు. కళాశాల దోస్త్ కోడ్ 16029, అడ్మిషన్లకు సంబంధించిన సమాచారాన్ని కళాశాలలో తెలుసుకోవచ్చని సూచించారు.

హుస్నాబాద్‌లో..

హుస్నాబాద్‌టౌన్, మే 3: ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని పీఎంశ్రీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ విశ్వనాథ్ శనివారం ప్రకటనలో తెలిపారు. మోడల్ స్కూల్‌లో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ కోర్సుల్లో (ఇంగ్లిష్ మీడియం) చేరేందుకు విద్యార్థులు ఈనెల 5నుంచి 20వ తేదీవరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఎంపికైనవారి జాబితాను ఈనెల 26న నోటీస్ బోర్డుపై ఉంచడం జరుగుతుందని, 27న ధ్రువపత్రాలు పరిశీలించి జూన్ 2వతేదీ నుంచి తరగతులను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. బాలికలకు ఉచిత హాస్టల్ సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

కేజీబీవీకి ఇంటర్మీడియట్ మంజూరు

హుస్నాబాద్ పట్టణంలోని కేజీబీవీకి ఇంటర్మీడియట్ మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు పాఠశాల ప్రత్యేకాధికారి మమత తెలిపారు. ఈ ఏడాది ఇంటర్ ప్రథమ సంవత్సరానికి సంబంధించి సీఈసీ, ఎంఎల్‌టీ కోర్సులు మంజూరుచే సినట్లు ఆమె తెలిపారు.

చిన్నకోడూరులో..

చిన్నకోడూరు, మే 3: మండలంలోని ఇబ్రహీంనగర్‌లో 2025–26 విద్యా సంవత్సరానికి పీఎంశ్రీ మోడల్ స్కూల్ ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సతీశ్‌కుమార్ తెలిపారు. మోడల్ స్కూల్‌లో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ (ఇంగ్లిష్ మీడియం) కోర్సులు ఉన్నాయన్నారు. ప్రతి గ్రూపులో 40 సీట్లు ఉన్నాయని, బాలికలకు ఉచిత హాస్టల్ వసతి ఉందన్నారు. విద్యార్థులు మే 5 నుంచి 20వ తేదీ వరకు http://183.82.97.97/mstg ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. సెలక్షన్ జాబితా మే 26తేదీన నోటీస్ బోర్డులో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. 27 నుంచి 31వతేదీ వరకు సర్టిఫికెట్లు వెరిఫికేషన్ ఉంటుందన్నారు.

ఆర్టీసీ సమ్మె వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

దుబ్బాకలో ఆర్టీసీ సమ్మె వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జేఏసీ నాయకులు

దుబ్బాక, మే 3: ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 7వ తేదీ నుంచి చేపట్టనున్న సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఆర్టీసీ జేఏసీ నాయకులు శనివారం దుబ్బాక బస్‌డిపో వద్ద సమ్మె వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దుబ్బాక ఆర్టీసీ డిపో జేఏసీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కోదారి రమేశ్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర జేఏసీ సమ్మెకు పిలుపునిచ్చిందన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు న్యాయమైన 19 డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు కనకయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసంపై సమీక్ష

బ్యాంకర్లతో సమీక్షిస్తున్న అధికారులు

మద్దూరు(ధూళిమిట్ట), మే 3: రాజీవ్ యువ వికాసం పథకంపై శనివారం ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి రాధిక అధ్యక్షతన మండల స్థాయి కమిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ ప్రతినిధులతో మద్దూరు, ధూళిమిట్ట మండల ప్రజా పరిషత్ సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లో స్వీకరించిన దరఖాస్తులపై అధికారులు సమీక్ష నిర్వహించారు. సమీక్షలో ఎంపీడీవో ఎస్.రామ్మోహన్, ధూళిమిట్ట ఇన్‌చార్జి ఎంపీడీవో ఎం.వీరరాజు, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకు మద్దూరు బ్రాంచ్ మేనేజర్ హరిప్రసాద్ పాల్గొన్నారు.

మోసగించినవారిపై చర్యలు తీసుకోవాలి

మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మహిళా సంఘం సభ్యులు

గజ్వేల్, మే 3: మున్సిపల్‌లోని మెప్మా ఆర్పీ కృష్ణలీల, మహిళా సంఘం అధ్యక్షురాలు మంజుల, సీవో సరితపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్యకు చైతన్య డ్వాక్రా మహిళా సంఘం సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. చైతన్య మహిళా సంఘం సభ్యులను మోసం చేసి రూ.11,20,000 కాజేసిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు తమకు న్యాయం చేయాలని కోరారు. ఎలాంటి సంబంధంలేని వ్యక్తులను తీసుకొచ్చి రుణాలు మంజూరు చేయించి గ్రూపులోని సభ్యుల నుంచి లక్షలాది రూపాయలు తీసుకున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

6 నుంచి సమ్మర్ క్రికెట్ క్యాంపు

సిద్దిపేట, మే 3: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఉమ్మడి మెదక్ జిల్లా, జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 6 నుంచి జూన్ 5వ తేదీ వరకు సిద్దిపేట మినీ స్టేడియంలో సమ్మర్ క్రికెట్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కలకుంట్ల మల్లికార్జున్ తెలిపారు. శనివారం సిద్దిపేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాలబాలికలకు అండర్–14, 16, 19 విభాగాల్లో క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో పాల్గొనేవారు https://hycricket.org వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా క్రికెట్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో లక్కారసు రాజు, విజయ్, బాబు, మజీద్, విశాల్ పాల్గొన్నారు.

గట్లమల్యాలలో రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

పైలెట్ గ్రామంలో పురోగతి కరువు

రామాయంపేట రూరల్, మే 3: మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో ఇందిరమ్మ ఇండ్లకు 363 మంది లబ్ధిదారులను గుర్తించారు. ఇందులో దామరచెర్వు గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. ఈ గ్రామంలో 97 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా, ఇప్పటి వరకు కేవలం ఆరుగురు మాత్రమే బేస్‌మెంట్ వరకు పనులు చేపట్టారు. మిగితావారు ఇంటి నిర్మాణానికి ఇబ్బందులు పడుతున్నారు. కొందరికి నమూనా నచ్చక, మరికొందరు విడతలుగా బిల్లులు ఇస్తారని భావించి కట్టడానికి ముందుకు రావడం లేదు. ఒకేసారి ఇచ్చినా, ప్రభుత్వమే కట్టిస్తే బాగుండేదని పలువురు లబ్ధిదారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఇప్పటి వరకు దామరచెర్వు మినహా ఎక్కడ ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభం కాలేకపోవడం గమనార్హం.

పూరిగుడిసెలో బతుకుతున్నాం..

ఇల్లు కట్టుకునే స్థోమత లేకనే పూర్తి గుడిసెల్లో ఏండ్ల నుంచి ఉంటున్నాం. లబ్ధిదారుల ఇస్టులో నా పేరు వచ్చింది. కానీ, చిల్లి గవ్వలేక కట్టుకోలేకపోతున్నాం. ప్రభుత్వం కట్టిస్తే ఇల్లు కట్టించి ఇవ్వాలి. ఆర్థిక ఇబ్బందులతో ఇల్లు కట్టలేక పోతున్నా. మాలాంటి పేదలకు ప్రభుత్వం ముందుకు కొంత ఆర్థిక సాయం చేస్తే పనులు ప్రారంభిస్తాం.

– గంగారపు పోచవ్వ, దామరచెర్వు

ముందే డబ్బులిస్తే బాగుండేది..

చాలామంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల చేతిలో డబ్బులు లేక ఇంటి పనులు ప్రారంభించలేక పోతున్నారు. నాకు కూడా డబ్బులకు ఇబ్బంది అవుతున్నది. ప్రభుత్వం ముందుగా డబ్బులు ఇస్తే ఎంతో ఆసరాగా ఉండేది. అప్పులు తెచ్చి కట్టాల్సి వస్తున్నది. ప్రభుత్వమే ముందస్తుగా ఆర్థిక సాయం చేస్తే బాగుంటుంది.

– సంపత్ కుమార్, దామరచెర్వు

ఇల్లు మంజూరు అయితలే..

ఇండ్లు లేని వారికి ఇస్తామని సర్కారు చెప్పగానే దరఖాస్తు చేశాను. ఇప్పుడు ఇండ్లు కడుతున్న వారితో నాపేరు పంపారు. కానీ, నాకు ఇల్లు మంజూరు రాలేదు. రెండో విడతలో చూద్దామని అధికారులు చెప్తున్నారు. కొందరికి ఇచ్చి అర్హత ఉన్న మాలాంటి వాళ్లకు ఇవ్వకపోవడం బాధగా ఉంది.

– పసుల లక్ష్మి, దామరచెర్వు

దామరచెర్వులోని పూరిగుడిసెలు

నిలువ నీడ లేదు..

మొదట్లో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామంటే నాలాంటి వాళ్లకు ఇస్తారని ఎంతో ఆశపడ్డాం. రోజు కూలీ పనులు చేస్తూ పూరిగుడిసెలో ఉంటున్నా. భార్యాపిల్లలు లేరు. సర్కారు గుర్తించి నాలాంటి వాళ్లకు ఇల్లు కట్టిస్తే ఎంతో ఆసరాగా ఉండేది.

– శంకరయ్య, దామరచెర్వు

బాటసారులకు మజ్జిగ వితరణ

సిద్దిపేట టౌన్, మే 3: వేసవి తాపం నుంచి ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు సిద్దిపేట అలయన్స్ క్లబ్ మజ్జిగ వితరణ చేస్తూ బాసటగా నిలుస్తున్నది. స్థానిక పాత బస్టాండ్ వద్ద శనివారం ప్రత్యేకంగా బాటసారుల కోసం మజ్జిగ వితరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్లబ్ గవర్నర్ గందె ఈశ్వర్ చరణ్, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ ఆత్మరాములుతో కలిసి 300 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ధనుంజయ్య, కైలాసం పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న క్లబ్ సభ్యులు

రైతులు ఫాంపాండ్స్ నిర్మించుకోవాలి

నంగునూరు, మే 3 : ఎండాకాలంలో మొక్కలు నీటి ఎద్దడికి గురికాకుండా ఫాంపాండ్స్ నిర్మించుకోవాలని ఆయిల్‌ఫెడ్ జిల్లా అధికారి భాస్కర్‌రెడ్డి ఆయిల్‌పామ్ రైతులకు సూచించారు. శనివారం మండలంలోని గట్లమల్యాలలో ఆయిల్‌పామ్‌తోటలో ఉద్యాన, వ్యవసాయ, ఆయిల్‌ఫెడ్ అధికారులు క్షేత్ర స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పటి వరకు నంగునూరు మండలంలో 64 మంది రైతులు 210 టన్నుల ఆయిల్‌పామ్ ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. మొక్కల చుట్టూ జనుము, జీలుగ రెండు నుంచి మూడు వరుసలో నాటినట్లయితే మొక్క నీటి ఎద్దడి నుంచి కాపాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారి బాలాజీ, ఆయిల్‌పామ్ రైతు సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

సమావేశంలో మాట్లాడుతున్న దివ్యాంగులు

సిద్దిపేట టౌన్, మే 3: రాజీవ్ వికాస్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతగా దివ్యాంగులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు శంకర్ ,నారాయణ డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యా, ఉద్యోగ అవకాశాల్లో దివ్యాంగులకు 5శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో దివ్యాంగులకు ఇచ్చిన 6 వేల పింఛన్ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. 2009 చట్టం ప్రకారం దివ్యాంగులకు ఉచిత విద్య అందించాలని, అంత్యోదయ కార్డు,గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు ఇచ్చి 150 రోజుల పనిదినాలు కల్పించాలన్నారు. స్వయం ఉపాధి కల్పన కోసం ఎలాంటి షరతులు లేకుండా బ్యాంక్ ద్వారా రూ.10 లక్షల వరకు రుణసాయం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు సంపత్, ప్రశాంత్, అంజయ్య, సురేశ్, శ్రీశైలం, మల్లేశం, సరిత, దుర్గయ్య పాల్గొన్నారు.

మహిళా రక్షణ చట్టాలపై అవగాహన

హుస్నాబాద్‌రూరల్, మే 3: మండలంలోని పందిల్లలో శనివారం మహిళా రక్షణ చట్టాలపై హుస్నాబాద్ పోలీసులు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీటీమ్ బృందం సభ్యులు ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, పోక్సో చట్టం, షీటీమ్స్ పనితీరు, మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియాలో మహిళలు తమ వ్యక్తిగత సమాచారాన్ని వీలైనంత వరకు ఎవరికీ షేర్ చేయవద్దన్నారు. స్కూల్‌కు వెళ్లే విద్యార్థుల ప్రవర్తనను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వాణి, షీటీమ్ సభ్యులు స్వప్న, ప్రశాంతి, కృష్ణ పాల్గొన్నారు.

పందిల్లలో మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

న్యాయవాదుల సహకార సంఘం డైరెక్టర్‌గా సంజీవ్‌రెడ్డి

దుబ్బాక,మే 3: న్యాయవాదుల సహకార సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా డైరెక్టర్‌గా దుబ్బాక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మరిపెద్ది సంజీవ్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. సంగారెడ్డిలోని జిల్లా న్యాయస్థాన భవనంలో న్యాయవాదుల సహకార సంఘం ఎన్నికలు జరిగాయన్నారు. జిల్లా చైర్మన్‌గా సంగారెడ్డికి చెందిన సీనియర్ న్యాయవాది నరసింగరాజు, వైస్ చైర్మన్‌గా సిద్దిపేటకు చెందిన సీనియర్ న్యాయవాది లగిశెట్టి సాయిబాబా ఎన్నిక కాగా, తనను డైరెక్టర్‌గా ఎన్నుకున్నారని తెలిపారు. సహకార సంఘం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

నకిలీ కార్డులు తయారుచేస్తున్న వ్యక్తి అరెస్టు

దుబ్బాక, మే 3: నకిలీ కార్డులు తయారుచేసి మోసాలకు పాల్పడుతున్న దుబ్బాక పట్టణంలోని కంప్యూటర్ నిర్వాహకుడిని సిద్దిపేట టాస్క్‌ఫోర్సు పోలీసులు పట్టుకున్నారు. శనివారం వివరాలను దుబ్బాక ఎస్సై గంగరాజు విలేకరులకు తెలిపారు. దుబ్బాక పట్టణానికి చెందిన సిరిమల్లే వేణుగోపాల్ కొంతకాలంగా పట్టణంలో కంప్యూటర్ సెంటర్ కొనసాగిస్తున్నాడు. డబ్బులు సులభంగా సంపాదించాలన్న ఆశతో తనకున్న పరిజ్ఞానాన్ని ఉపయోగించి నకిలీ పాన్‌కార్డు, ఆధార్‌కార్డు, ఆర్సీలను తయారు చేయడం ప్రారంభించాడు. విశ్వసనీయ సమాచారం మేరకు దుబ్బాక పోలీసులతో కలిసి సిద్దిపేట టాస్క్‌ఫోర్సు పోలీసులు శనివారం రాత్రి వేణుగోపాల్ కంప్యూటర్ కేంద్రంపై దాడి చేశారు. వివిధ నకిలీ కార్డులతో పాటు కంప్యూటర్, కలర్ ప్రింటర్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిర్వాహకుడు వేణుగోపాల్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

త్వరలోనే ఎల్లమ్మ ఆలయ కమిటీ ఏర్పాటు

- **ఉత్సవాల సమీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ వెల్లడి**

రేణుకాఎల్లమ్మ జాతర ఉత్సవాల సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

హుస్నాబాద్‌టౌన్, మే 3: హుస్నాబాద్ 'రేణుకాఎల్లమ్మ పాలకమండలి ఏర్పాటయ్యేనా మంత్రి అసంతృప్తే కారణమా అంటూ నమస్తే తెలంగాణ'లో శనివారం వచ్చిన కథనంపై బీసీసంక్షేమం, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ స్పందించారు. శనివారం రాత్రి ఆయన హుస్నాబాద్ పట్టణంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయ ఆవరణలో జాతర నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ పాలకమండలి విషయంలో ఏకాభిప్రాయానికి రాలేదని, తానే స్వయంగా ఒక నిర్ణయానికి వచ్చి కమిటీని నియమిస్తామని చెప్పారు. రెండుమూడురోజుల్లో కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు.

ఎల్లమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలి

హుస్నాబాద్‌లో జరిగే రేణుకా ఎల్లమ్మ జాతరను ఘనంగా నిర్వహించుకునేలా ఏర్పాట్లు చేయాలని బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అధికారులకు సూచించారు. జాతర ఉత్సవాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నిరకాల ఏర్పాట్లు జరుగుతున్నాయని, భక్తులకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ఇది ఒక కులానికి పరిమితమైన దేవాలయం కాదని, అందరూ బోనాలు చేస్తారన్నారు. ఆలయంలో రహదారి నిర్మాణానికి రూ.ఐదుకోట్లు మంజూరు చేశామని, మరో 9కోట్లకు ప్రతిపాదనలు పంపించినట్లు మంత్రి వివరించారు. ఆలయానికి వచ్చే అతిథులను గౌరవించుకోవాలని, హుస్నాబాద్ గౌరవం పెరిగేవిధంగా ఎల్లమ్మ ఉత్సవాలు జరుపుకుందామన్నారు. సమీక్షసమావేశంలో హుస్నాబాద్ ఆర్డీవో రామమూర్తి, జిల్లాగ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్‌విండోచైర్మన్ బొలిశెట్టి శివయ్య, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఆలయ ఈవో కిషన్‌రావుతోపాటు పలువురు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కోహెడ, మే 3: కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ రైతులకు సూచించారు. మండలంలోని శనిగరంలో శనివారం సాయంత్రం ఐకేపీ కొనుగోలు కేంద్రంలో నూతనంగా ప్యాడీ క్లీనర్, డ్రైయర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఆధునిక ప్యాడీ క్లీనర్‌ను మంజూరు చేసిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి జిల్లా కేంద్రాలకు తరలించాలన్నారు. శనిగరం ప్రాజెక్టులో పూడిక తీసేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశ